# ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలకు శిక్షణ



మూసాపేట, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తల శిక్షణ కార్యక్రమం జేఎన్‌టీయూలో ఆదివారం ఆరంభమైంది. ఎలీప్ వీహబ్, జేఎన్‌టీయూ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేర్వేరు జిల్లాలకు చెందిన 35 మంది యువతీయువకులు హాజరయ్యారు. 15 రోజుల పాటు శిక్షణ పూర్తయ్యాక ధ్రువపత్రాలను అందజేస్తామని ఎలీప్ వీహబ్ ప్రతినిధి జహురుల్లా తెలిపారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో వ్యవస్థాపక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం



నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న రమాదేవి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 15 (ఆంధ్రప్రభ) : జేఎన్‌టీయూహెచ్‌లో 15 రోజుల రేయిసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎమ్ఎస్ఎమ్ఇ పెర్ఫార్మన్స్(ఆర్ఎఎమ్‌పి) వ్యవస్థాపక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం జేఎన్‌టీయూహెచ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ స్టార్టప్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా అలిప్ అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ అంతటా ముఖ్యంగా టైర్ 2,3 నగరాలు, ప్రాంతాల నుండి విద్యార్థి ఆవిష్కర్తలను ప్రదర్శించాలని, ర్యాంప్ కార్యక్రమం ద్వారా వారు ప్రపంచ స్టార్టప్‌లుగా ఎదగడానికి సహాయం చేయాలని కోరారు. కోర్ ఇంజనీరింగ్ శాఖల నుండి విద్యార్థుల ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి చేపడుతున్న ప్రయత్నాలను జేఎన్‌టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రెక్టర్ కె.విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా.కె.వెంకటేశ్వరరావు ప్రశంసించారు.